RNI-TELTEL/2017/72695

25 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :232

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఆ మెజార్టీకి ఒక్క ఓటు తగ్గినా రాజకీయాల నుంచి తప్పుకుంటా

- 50,000 మెజార్టీతో తాను తప్పకుండా గెలుస్తానని ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా
- కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే వారికి సముచిత స్థానం ఉంటుందని హామీ
- అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని స్పష్టీకరణ



వివరాలు 2లో..

## హైదరాబాదులో మరోసారి ఫార్ములా-ఈ రేసింగ్

- ఈ ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాదులో ఫార్ములా-ఈ రేసింగ్ నిర్వహణ
- వచ్చే ఏడాది మరోసారి రేసింగ్ ఆతిథ్యమివ్వనున్న హైదరాబాద్
- ప్రపంచవ్యాప్తంగా 16 రేసులు... హైదరాబాదులో నాలుగో రేసు



వివరాలు 2లో..

## రెండు రాష్ట్రాల్లో అరాచకపాలన కొనసాగుతోంది

- తెలంగాణ, ఏపీ రాజకీయాలపై తుమ్మల కీలక వ్యాఖ్యలు
- ఇలాంటి అవినీతి, నిర్బంధ పాలనను చూడలేదని విమర్శ
- బెదిరించి, అదిరించి ఎక్కువ కాలం రాజకీయాలు చేయలేరని వ్యాఖ్య

వివరాలు 2లో..



## ఆ రెండు సెగ్మెంట్లు మస్ట్.. అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ.. ?

కూకట్ పల్లి, శేరిలింగంపల్లిపై జనసేన కన్ను

బీజేపీని 20 స్థానాలు అడుగుతున్న జనసేన

6 - 10 సెగ్మెంట్లు కేటాయించే అవకాశం

త్వరలో అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ?




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పొత్తులో భాగంగా 20 సీట్లు తమకు కేటాయించాలని జనసేన పార్టీ కోరుతోంది. ముఖ్యంగా శేరిలిం గంపల్లి, కూకట్ పల్లి స్థానాలను పొత్తులో భాగంగా తమ పార్టీకి కేటా యించాలని జనసేన పట్టుబడుతోందని సమాచారం. దీంతో పాటు ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లోని పలు స్థానాలపై గురి పెట్టినట్టు తెలుస్తోంది. బీజేపీ మాత్రం 6 నుంచి 10 సీట్లు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినట్టు తెలిసింది. తెలంగాణలో 32 చోట్ల పోటీ చేయనున్నట్టు జనసేన గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. మొదటి జాబితా విడుదలకు ముందు కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్? జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇంటికి వెళ్లి చర్చించారు. ప్రధానంగా సీట్ల కేటాయింపు అంశంపైనే ముగ్గురు నేతల మధ్య చర్చలు జరిగాయి. సీట్ల సర్దుబాటుపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోమారు? చర్చించే అవకాశం ఉంది.

వివరాలు 2లో..

## కాంగ్రెస్ లో ఇలాగే ఉందా.. ఢిల్లీ నుంచి పిలుపా.. టికెట్ లేనట్టేనా..?

- బుజ్జగింపుల కోసం హస్తిన పిలుస్తున్న అధిష్టానం
- పెద్దగా ప్రభావం చూపని జానారెడ్డి కమిటీ
- రంగంలోకి దిగిన ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్
- ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు నేతలకు పిలుపు
- అధిష్టానం ప్రకటించిన అభ్యర్థికి సహకరించాలని విజ్ఞప్తి
- రాబోయే రోజుల్లో నామినేటెడ్ పదవులిస్తామని భరోసా
- 64 మందితో సెకండ్ లిస్ట్..! ప్రాసెస్ పూర్తయ్యాకే రిలీజ్?



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఢిల్లీ ఏఐసీసీ ఆఫీసు నుంచి ఫోన్ వచ్చిందంటే చాలు టికెట్ లేనట్టే..? ఇది ఇప్పుడు నడుస్తున్న ట్రెండ్.. ఇప్పటి వరకు 55 సీట్లలో అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మరో 64 స్థానాలకు దాదాపుగా అభ్యర్థులను ఫైనల్ చేసినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆయా స్థానాల నుంచి టికెట్లు ఆశిస్తున్న ఆశావహులను హస్తిన పిలిపించి.. ఈ సారి టికెట్ ఇవ్వలేకపోతు న్నామని, మరో మారు కచ్చితంగా ఇస్తామని, అధికారంలోకి రాగానే నామినేటెడ్ పదవులు గానీ, ఎమ్మెల్సీ గానీ ఇస్తామని బుజ్జగిస్తున్నారు. రెబల్ గా బరిలోకిగి దిగకుండా ఉండడం, ప్రత్యర్థి పార్టీల్లో చేరకుండా ఉండేందుకు ఏఐసీసీ పెద్దలు ఈ ఆయుధాన్ని ఎంచుకున్నట్టు తెలిసింది. ఆదివారం ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఖమ్మం జిల్లాకు చెందిన నేతలతో చర్చించినట్టు తెలిసింది. ఖమ్మం డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్, పాలేరు, కొత్తగూడెంలలో ఏదేని ఓ టికెట్ కావాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్న రాయల నాగేశ్వరరావును ఢిల్లీ పిలిపించుకొని మాట్లాడారు. కేసీ వేణుగోపాల్ హామీపై స్పందించిన ఈ ఇద్దరు నేతలు ఖమ్మం జిల్లాలోని 10 సీట్లలో కాంగ్రెస్ పార్టీకి గెలుపునకు కృషి చేస్తామని చెప్పినట్టు సమాచారం. ఖమ్మం నుంచి తుమ్మల నాగేశ్వరరావుకు, పాలేరు నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సెకండ్ లిస్ట్ లో టికెట్లు కేటాయించే అవకాశం ఉంది.

**ప్రభావం చూపని జానారెడ్డి కమిటీ**

బుజ్జగింపుల కోసం జానారెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ పెద్దగా ప్రభావం చూపలేకపోవడంతో నేరుగా ఏఐసీసీ రంగంలోకి దిగిందని సమాచారం. ఫస్ట్ లిస్ట్ విడుదలైన తర్వాత జరిగిన పరిణామాలను బేరీజు వేసుకున్న ఏఐసీసీ అసంతృప్తులను బుజ్జగించే టాస్క్ తానే తీసుకున్నట్టు సమాచారం. ఫస్ట్ లిస్ట్ ప్రకటించాక అసంతృప్తులను కంట్రోల్ చేయడంలో జానారెడ్డి కమిటీ విఫలమైందని ఏఐసీసీ భావిస్తున్నట్టు సమాచారం. ఉప్పల్ నుంచి టికెట్ ఆశించిన రాగిడి లక్ష్మారెడ్డి రేవంత్ రెడ్డి అవినీతిపై ఆరోపణలు చేయడంతోపాటు భాగ్యలక్ష్మి దేవాలయానికి వెళ్లి అవినీతికి పాల్పడలేదని ప్రమాణానికి రావాలని సవాలు చేశారు. గద్వాల టికెట్ ఆశించిన కురువ విజయ్ కుమార్ కూడా ఇదే తరహా ఆరోపణలు చేశారు. ఆయన కూడా గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి ఆందోళన చేశారు. గద్వాల టికెట్లు అమ్ముకున్నారని

వివరాలు 2లో..

## ఇండియన్ టూరిస్టుల కోసం.. శ్రీలంక ఫ్రీ వీసా

- పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు శ్రీలంక చర్యలు
- భారత్ సహా 8 దేశాల ప్రజలకు ఉచిత వీసాల జారీ
- పైలట్ ప్రాజెక్టు కింద వచ్చే మార్చి 31 వరకూ కార్యక్రమం

వివరాలు 2లో..




## రామ మందిరం నిర్మాణం మన సహనానికి దక్కిన విజయం



- ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో దసరా వేడుకలు
- హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ
- చెడుపై మంచి సాధించిన విజయానికి దసరా ప్రతీక అని వివరణ
- రామ మందిరం నిర్మాణం జరుపుకుంటుండడాన్ని చూడడం మన అదృష్టమని వెల్లడి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రధాని నరేంద్ర మోదీ దేశ రాజధాని ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నిర్వహించిన దసరా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయదశమి రోజున భక్తిశ్రద్ధలతో ఆయుధ పూజ చేస్తారని వెల్లడించారు. విశ్వమానవ సంక్షేమం కాంక్షిస్తూ దసరా వేళ శక్తిపూజ చేస్తామని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి దసరా పండుగ ప్రతీక అని వివరించారు. ఇక, అయోధ్యలో సుదీర్ఘకాలం తర్వాత రామమందిరం నిర్మాణం జరుపుకుంటుండడాన్ని చూడడం మన అదృష్టమని పేర్కొన్నారు. రామ మందిరం నిర్మాణం మన సహనానికి దక్కిన విజయం అని అభివర్ణించారు. ఆత్మరక్షణ కోసమే భారత్ ఆయుధాలు వాడుతుందని మోదీ స్పష్టం చేశారు. ఇతర దేశాలపై ఆధిపత్యం భారత్ విధానం కాదని ఉద్ఘాటించారు.

## కుర్చీల కోసం పార్టీలు మారే వ్యక్తి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. కుర్చీల కోసం పార్టీలు మారే వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... ఆనాడు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని నోటికి వచ్చినట్లు తిట్టిన టీపీసీసీ చీఫ్, ఇప్పుడు ఆమెనే దేవత అంటున్నారని మండిపడ్డారు. తాము ఎవరికీ బీ టీమ్ కాదని, తమది తెలంగాణ ప్రజల టీమ్ అన్నారు. మంగళవారం డీసీసీబీ వైస్ చైర్మన్ మాణిక్యం నివాసంలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఓటుకు నోటు, నోటుకు సీటు అనే వాళ్లు, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయని వ్యక్తి

వివరాలు 2లో..

- నాడు సోనియా గాంధీని రేవంత్ రెడ్డి నోటికి వచ్చినట్లు తిట్టారన్న హరీశ్ రావు
- ఈ రోజు అమెనే దేవత అంటున్నారని విమర్శలు
- బీఆర్ఎస్ ఎవరికీ బీ టీమ్ కాదని... ప్రజల టీమ్ అన్న హరీశ్ రావు

## హమాస్ ను ఏరిపారేసేదాకా దాడులు ఆగవు

ప్రకటించిన ఇజ్రాయెల్ చీఫ్ ఆఫ్ స్టాఫ్

హమాస్ ను కూల్చివేయనున్నట్టు వెల్లడి

హమాస్ ఎక్కడున్నా ఏరిపారేస్తామని ప్రకటన



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఇజ్రాయెల్–హమాస్ మధ్య యుద్ధం 17వ రోజుకు చేరుకుంది. హమాస్ ను నిర్వీర్యం చేసేందుకు నిరంతరాయ దాడులకు తాము సన్నద్ధం అయినట్టు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. దీనిపై ఇజ్రాయెల్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ (సాయుధ దళాల చీఫ్) లెఫ్టినెంట్ జనరల్ హెర్జీ హలేవి ఓ ప్రకటన విడుదల చేశారు. దాడులు ఆపే ఉద్దేశ్యం ఏదీ లేదని స్పష్టం చేశారు. హమాస్ ను పూర్తిగా కూల్చివేయాలని అనుకుంటున్నట్టు చెప్పారు. అదే పనిగా దాడులకు దిగడమే హమాస్ మార్గం. హమాస్ ఎక్కడున్నా సరే దెబ్బతీయడమే లక్ష్యమని ప్రకటించారు. యుద్ధం హైలైట్స్

వివరాలు 2లో..

TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
www.subhatelangana.in

## కాంగ్రెస్ లో ఇలాగే ఉందా..

# ఢిల్లీ నుంచి పిలుపా.. టికెట్ లేనట్టేనా..?

- మొదటి పేజీ తరువాయి

బహిరంగ ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడంతో విజయ్ కుమార్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. మేడ్చల్ టికెట్ ఆశిస్తున్న హరివర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ నేతలతో టచ్ లోకి వెళ్లినట్లు సమాచారం. ఈ పరిణామాలన్నింటినీ పరిశీలించిన ఏఐసీసీ నేరుగా రంగంలోకి దిగినట్లు సమాచారం. ముందుగా అసంతృప్తులకు సర్దిచెప్పి ఒక్కతాటి మీదకు తెచ్చాకే రెండో జాబితా విడుదల చేస్తారని తెలుస్తోంది.

మరో నాలుగు రోజుల్లో కాంగ్రెస్ బస్సుయాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో మలి విడత జాబితాపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## తెలంగాణ ఎన్నికలు: అసంతృప్త నేతలతో

# త్వరలో అమిత్ షా భేటీ!

**ఈ నెల 27న తెలంగాణలో పర్యటించనున్న అమిత్ షా**

**సూర్యాపేటలో నిర్వహించనున్న బహిరంగ సభకు హాజరు**

**అసంతృప్త నేతలతో విడివిడిగా భేటీ కానున్న అమిత్ షా**



కేంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా ఈ నెల 27న తెలంగాణలో పర్యటించనున్నారు. నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో పార్టీలన్నీ జోరుగా ప్రచారం చేస్తున్నాయి. అధికార పార్టీ మినహా మిగతా పార్టీలు పూర్తిస్థాయిలో అభ్యర్థులను ప్రకటించనప్పటికీ ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన అగ్రనేతలు తెలంగాణలో పర్యటిస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో పర్యటించిన అమిత్ షా 27న మరోసారి రానున్నారు. సూర్యాపేటలో నిర్వహించనున్న బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. అనంతరం తెలంగాణ బీజేపీ నేతలతో భేటీ కానున్నారు. బీజేపీ ఇప్పటికే దాదాపు సగం సీట్లలో అభ్యర్థులను ప్రకటించింది. మరో రెండు మూడు రోజుల్లో రెండో జాబితా రానుంది. మొదటి జాబితాలో తమ పేర్లు లేని కొంతమంది ఆశావహులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరితో అమిత్ షా భేటీ అయి వారి భవిష్యత్తుకు భరోసా ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అసంతృప్త నేతలతో విడివిడిగా సమావేశం కానున్నారు.

# రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటనలపై కాంగ్రెస్ ప్రకటన

**ఈ నెల 31న జరిగే కొల్లాపూర్ బహిరంగ సభలో ప్రియాంక గాంధీ పాల్గొంటారన్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్**

**వచ్చే నెల మొదటి వారంలో రాహుల్ గాంధీ పర్యటన ఉంటుందన్న మహేశ్ కుమార్ గౌడ్**

**రెండో విడత బస్సు యాత్రలో రాహుల్ గాంధీ పాల్గొంటారని వెల్లడి**

పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పర్యటనలపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ మంగళవారం వెల్లడించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 31న కొల్లాపూర్‌లో పాలమూరు ప్రజా భేరీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ రోజు సాయంత్రం నాలుగు గంటలకు సభ ఉంటుందని, ఈ సభకు ప్రియాంక గాంధీ వస్తున్నట్లు తెలిపారు. ఆ రోజు సాయంత్రం ఆమె శంషాబాద్ విమానాశ్రయం నుంచి నేరుగా కొల్లాపూర్ చేరుకుంటారన్నారు. ఇక వచ్చే నెల మొదటి వారంలో రాహుల్ గాంధీ పర్యటన ఉంటుందని, రెండో విడత బస్సు యాత్రలో ఆయన పాల్గొంటారని తెలిపారు. ఇక ఈ నెల 26, 27 తేదీల్లో తమ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీమ్‌లపై ప్రచారం చేస్తూ పార్టీ రాష్ట్రవ్యవహారాల ఇంఛార్జ్ ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీనియర్ నేతలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పర్యటిస్తారన్నారు. రోజుకు రెండు నియోజకవర్గాల్లో పర్యటిస్తారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉందని, తమ పార్టీ అత్యధిక స్థానాలను గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు తమ వైపున ఉన్నారని, డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# మునుగోడు నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై బూర నర్సయ్య గౌడ్ పోటీ?

- **కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరుతారని జోరుగా ప్రచారం**
- **మునుగోడు బరిలో బూర నర్సయ్య పేరును పరిశీలిస్తున్న బీజేపీ పెద్దలు**
- **మునుగోడులో బీసీలు అధికంగా ఉండటంతో కలిసి వస్తుందని బీజేపీ నేతల లెక్కలు**



బీజేపీ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన ఆయన తిరిగి అదే గూటికి చేరుతారనే చర్చ మీడియాలో నడుస్తోంది. బీజేపీ విడుదల చేసిన మొదటి జాబితాలో మునుగోడు నుంచి అభ్యర్థిని ఖరారు చేయలేదు. ఇక్కడి నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసిన రాజగోపాల్ రెడ్డి పేరే ఉంటుందని అందరూ భావించారు. కానీ మునుగోడు అభ్యర్థిని బీజేపీ ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో ఆయన కాంగ్రెస్‌లో చేరే అవకాశాలు ఉన్నందునే బీజేపీ ప్రకటించలేదని భావిస్తున్నారు. అయితే రాజగోపాల్ రెడ్డి ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే మునుగోడు నుంచి బలమైన అభ్యర్థిని బరిలోకి దింపాలని బీజేపీ భావిస్తోంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన బూర నర్సయ్య గౌడ్‌ను రాజగోపాల్ రెడ్డిపై పోటీ చేయించాలని యోచిస్తోందట. టిక్కెట్ల కేటాయింపుకు సంబంధించి బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బీజేపీ భావిస్తోంది. ఎందుకంటే, ఇక్కడ బీసీలు అధికంగా ఉన్నారు. ముఖ్యంగా గౌడ ఓటర్లు 35వేలకు పైగా అంటే దాదాపు 16 శాతం వరకు ఉన్నారు. ముదిరాజ్, పద్మశాలి, యాదవ, ఎరుకల, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ ఓటర్లు కూడా భారీగానే ఉన్నారు. దీంతో మునుగోడు నుంచి బూర నర్సయ్యకు అవకాశం ఇస్తే కలిసి వస్తుందని బీజేపీ భావిస్తోంది. 2014 లోక్ సభ ఎన్నికల్లో భువనగిరి స్థానం నుంచి పోటీ చేసిన బూర నర్సయ్య గౌడ్... కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఓడించారు. అయితే ఆయన మాత్రం మునుగోడు నుంచి పోటీ చేసేందుకు ఆసక్తిగా లేరట. పార్లమెంట్ స్థానానికి పోటీ చేయడంపై ఆయన ఆసక్తితో ఉన్నారని, ఒకవేళ అసెంబ్లీకి పోటీ చేసినా ఇబ్రహీంపట్నం ఆయన తొలి ప్రాధాన్యతగా వుందని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. మునుగోడు నుంచి పోటీ చేయాలని ఆదేశిస్తే కనుక బూర నర్సయ్య బరిలోకి దిగవచ్చునని చెబుతున్నారు.

## ఆ రెండు సెగ్మెంట్లు మస్ట్.. అమిత్ షాతో పవన్ కల్యాణ్ భేటీ.. ?

- మొదటి పేజీ తరువాయి

ఇందుకోసం ఆయన ఢిల్లీ వెళ్తారా..? 27న రాష్ట్రంలో అమిత్ షా పర్యటన ఉన్నందున ఇక్కడే చర్చిస్తారా..? అనేది తేలాల్సి ఉంది. చర్చల తర్వాతే గ్లాస్ పార్టీకి ఎన్ని సీట్లు కేటాయిస్తారనేది తేలనుంది. పొత్తులపై సర్దుబాట్ల తర్వాత బీజేపీ సెకండ్ లిస్ట్ విడుదలయ్యే అవకాశం ఉంది.

## హమాస్ ను ఏరిపారేసేదాకా దాడులు ఆగవు

- మొదటి పేజీ తరువాయి

తమ చెరలో ఉన్న ఇద్దరు ఇజ్రాయెలీలను హమాస్ మిలిటెంట్లు మానవతా కోణంలో తాజాగా విడుదల చేశారు. వారి చెరలో మొత్తం 200 మంది ఇజ్రాయెల్ వాసులు ఉన్నారు. 17 రోజుల యుద్ధంలో మృతుల సంఖ్య 6,400 దాటింది.

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి నెలవారీ సమావేశం నేడు జరగనుంది. ఇజ్రాయెల్–పాలస్తీనా పరిస్థితులపై దీనిలో దృష్టి సారించనున్నారు. ఇజ్రాయెల్ పై హమాస్ దాడిని, పౌరులపై ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ అమెరికా తీర్మానం ప్రవేశపెట్టనుంది.

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ మంగళవారం ఇజ్రాయెల్ లో పర్యటించనున్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చిన్న ప్రకటన విడుదల చేశారు. హమాస్ పై ప్రతీకార చర్యల్లో భాగంగా ఎక్కువ మంది పౌరులకు నష్టం తలెత్తకుండా చూడాలని కోరారు.

## ఇండియన్ టూరిస్టుల కోసం.. శ్రీలంక ఫ్రీ వీసా

శ్రీలంక టూర్‌కు వెళ్లాలనుకుం టున్నారా.. ద్వీపంలోని వీసా కోసం చూస్తున్నారా.. ఈ చిన్న ద్వీపం అందాలు, అక్కడి వాతావరణాన్ని ఎంజాయ్ చేయాలనుకుంటు న్నారా.. టెన్షన్ అవసరం లేదు.. ఇప్పుడు శ్రీలంక వెళ్లాలంటే వీసా కోసం టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. ఫ్రీ వీసా. పాస్ పోర్ట్ ఉంటే చాలు.. ఎలాంటి డబ్బులు చెల్లించకుండానే ఫ్రీగానే వీసా ఇచ్చేస్తుంది శ్రీలంక. చెన్నై నుంచి గంటలో కొలంబో చేరుకోవచ్చు. అందమైన ద్వీపం శ్రీలంక అందాలు ఎంజాయ్ చేయాలనుకునే ఇండియన్ టూరిస్టులకు ఎలాంటి ఛార్జీలు లేకుండా శ్రీలంక ఉచితంగా వీసాలు జారీ చేస్తోంది. ఆర్థిక సంక్షోభం, శ్రీలంకలో ప్రస్తుత పరిస్థితుల ఎదుర్కొనేందుకు ఆ దేశ ప్రధాన ఆర్థిక వనరు అయిన టూరిజం డెవలప్ చేయాలని అక్కడి ప్రభుత్వం వివిధ దేశాల నుంచి వచ్చే టూరిస్టులకు ఫ్రీ వీసాలు జారీ చేస్తోంది. భారత్ తో సహా ఆరు దేశాలకు చెందిన టూరిస్టులకు ఉచితంగా వీసాలు ఇవ్వాలని శ్రీలంక కేబినెట్ నిర్ణయించింది. పైలట్ ప్రాజెక్ట కింద భారత్, చైనా, రష్యా, మలేషియా, జపాన్, ఇండోనేషన్, థాయ్ లాండ్ వంటి దేశాల పర్యాటకులకు పైలట్ ప్రాజెక్టు కింద 2024 మార్చి 31 వరకు ఉచిత వీసాలను అందిస్తోంది. ఈ దేశాలనుంచి వచ్చే పర్యాటకులకు ఎటువంటి ఛార్జీలు లేకుండా శ్రీలంక వీసాలు జారీ చేస్తోంది. టూరిజం లెక్కల ప్రకారం... భారత్ నుంచి నెలకు 30 వేల మంది భారతీయులు శ్రీలంక టూర్ కు వెళ్తుంటారు. శ్రీలంక టూరిజంలో 26 శాతం ఇండియన్ టూరిస్టులే ఉన్నారు. తర్వాత చైనా నుంచి 8 వేల మంది టూరిస్టులు వస్తున్నట్లు గణాంకాలు చెపుతున్నాయి. టూరిజం డెవలప్ మెంట్ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను చక్కబెట్టుకునే ప్రయత్నం శ్రీలంక ప్రయత్నిస్తోంది.

## రెండు రాష్ట్రాల్లో అరాచకపాలన కొనసాగుతోంది

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో దారుణ మైన రాజకీయాలు నడుస్తున్నాయని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శలు గుప్పించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అరాచక పాలన కొనసాగుతోందని అన్నారు. ఇలాంటి అవినీతి, నిర్బంధ పాలన తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. తన నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నడూ ప్రతీకారాలకు పాల్పడలేదని చెప్పారు. ప్రతిపక్షాలను, ప్రజలను బెదిరించి, అదిరించి ఎల్లకాలం రాజకీయాలు చేయలేరని అన్నారు. తెలంగాణలో సుస్థిరమైన పాలన కావాలంటే కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని చెప్పారు. ఖమ్మం 14వ డివిజన్ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ తుమ్మల పైవ్యాఖ్యలు చేశారు.

## హైదరాబాదులో మరోసారి ఫార్ములా-ఈ రేసింగ్

ఈ ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాదులోని హుస్సేన్ సాగర్ తీరంలో నిర్వహించిన ఫార్ములా–ఈ రేసింగ్ క్రీడాభిమానులను విశేషంగా అలరించింది. నిర్వహణాపరమైన కొన్ని లోపాలు ఉన్నప్పటికీ, మొత్తమ్మీద రేసింగ్ పోటీలు ఫర్వాలేదనిపించాయి. దేశంలో మొదటిసారి నిర్వహించిన ఈ ఫార్ములా–ఈ రేసింగ్ ఈవెంట్ లో ఫ్రెంచ్ రేసర్ జీన్ ఎరిక్ వెర్నే విజేతగా నిలిచాడు. కాగా, హైదరాబాద్ నగరం మరోసారి ఫార్ములా–ఈ చాంపియన్ షిప్ కు ఆతిథ్యమిచ్చే అవకాశం దక్కించుకుంది. ఫార్ములా–ఈ చాంపియన్ షిప్ లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా 16 రేసింగ్ ఈవెంట్లు నిర్వహించనున్నారు. ఇందులో తొలి రేసు 2024 జనవరి 13న జరగనుండగా, మెక్సికో ఆతిథ్యమిస్తోంది. నాలుగో రేసు హైదరాబాదు నగరంలో జరగనుంది. ఫిబ్రవరి 10న ఈ రేసు నిర్వహించనున్నారు. హుస్సేన్ సాగర్ రేసింగ్ సర్క్యూట్ లో ఫార్ములా–ఈ రేసింగ్ కు ముందు నవంబరు 4, 5 తేదీల్లో ఇండియన్ రేసింగ్ లీగ్ పోటీలు జరపనున్నారు. ఇదే ట్రాక్ పై ఎఫ్4 పోటీలు కూడా నిర్వహించనున్నట్టు తెలుస్తోంది.

## ఆ మెజార్టీకి ఒక్క ఓటు తగ్గినా రాజకీయాల నుంచి తప్పుకుంటా

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రతిజ్ఞ చేశారు! వచ్చే ఎన్నికల్లో హుజూర్ నగర్ నుంచి పోటీ చేస్తున్న తనకు 50,000 మెజార్టీ ఖాయమని, అంతకు ఒక్క ఓటు తగ్గినా తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అందరినీ కలుపుకొని ముందుకు సాగి, పార్టీని అధికారంలోకి తీసుకు వస్తామన్నారు. తెలంగాణలో తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు.

## కుర్చీల కోసం పార్టీలు మారే వ్యక్తి రేవంత్‌రెడ్డి

- మొదటి పేజీ తరువాయి

తెలంగాణను ఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. కర్ణాటక రైతులు కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేశామని అక్కడి ప్రభుత్వాన్ని తిట్టుకుంటున్నారన్నారు.

తెలంగాణలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు లేవని నిలదీశారు.

# ప్రకృతి, పూలను పూజించే గొప్ప సంస్కృతి బతుకమ్మ..






**డాక్టర్ తనుగుల జితేందర్ రావు సతీమణి రేణుక..**

**ఎన్పీ గోల్డెన్ టవర్స్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు..**

**హైదరాబాద్, అక్టోబర్ 24,(శుభ తెలంగాణ)**తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలు విద్యానగర్ లోని ఎన్పీ గోల్డెన్ టవర్స్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పలు రకాల పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలందరూ సాంప్రదాయక దుస్తుల్లో వేడుకల్లో పాల్గొని బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు సతీమణి రేణుక (ధామిని) మాట్లాడుతూ.. ప్రకృతి పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణకు సొంతమని చెప్పారు. ఆడపడుచులందరూ సమిష్టిగా ఈ వేడుకల్లో పాల్గొనే సంస్కృతి ఎంతో విశిష్టమైనదని తెలిపారు. ప్రతి కుటుంబంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఈ పండుగ నిలుస్తోందన్నారు. ఆడపిల్లను బతుకనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. అనంతరం సద్దుల బతుకమ్మలను పోయిరావమ్మ.. అంటూ భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

## వాల్మీడి గ్రామంలో ముగిసిన దేవీ నవరాత్రి ఉత్సవాలను





**పాలకుర్తి (శుభ తెలంగాణ)**పాలకుర్తి మండలం లోని వాల్మీడి గ్రామంలో జననీ యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఈ రోజుతో ముగిశాయి. ఈ రోజు దేవీ నిమర్జనం అంబరఉగఉ వైభవంగా కోలట బృందాలతో ఒగ్గు డప్పులతో అమ్మవారు నిమార్జనం కావడం జరిగింది. ఈ ఉత్సవంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ నగదు....

**వలిగొండ (శుభ తెలంగాణ)**ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పోలీసు వారు,పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద వాహనాలు తనికీ చేస్తుండగా వలిగొండ నుండి భువనగిరి వైపుకు వెళ్తున్నా ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా అట్టి వ్యక్తి అనగంటి శ్రీకాంత్ తండ్రి అచ్చయ్య అతని వద్ద రూ 10,14,500 /-లు డబ్బులను పట్టుకోవడం జరిగింది,అట్టి డబ్బులకు సంబందించి సరియైన పత్రాలు చూపించమని అడగగా అట్టి వ్యక్తి డబ్బులకు సంబందించి సరియైన పత్రాలు సమర్పించ లేనందున ఎన్నికల నియమావలి ననుసరించి అట్టి డబ్బులు సీజ్ చేయడం జరిగినది అని వలిగొండ ఎస్పై పెండ్యాల ప్రభాకర్ తెలియజేశారు.

## ఎలుకుర్తి హవేలీ గ్రామంలో ఘనంగా రావణాసుర వధ



**(శుభ తెలంగాణ)**గీసుగొండ మండలంలోని ఎల్కుర్తి హవేలీ గ్రామంలో విజయదశమినీ పురస్కరించుకొని జమ్మి పూజా చేసి వేప చెట్టు వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రావణాసుర వధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని రావణాసుర వధ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరిక



**(శుభ తెలంగాణ)**జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునుతుల గ్రామంలో మంగళవారం రోజున గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏలికట్టే వెంకన్న ఆదేశానుసారం గ్రామంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు 10 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ చేరికలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు,

## కే.టి.ఆర్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన హాఫిజ్ పెట్ డివిజన్ ప్రెసిడెంట్ గౌతమ్ గౌడ్



**(శుభ తెలంగాణ)** దసరా పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని హాఫిజ్ పెట్ డివిజన్ ప్రెసిడెంట్ బాలింగ్ గౌతమ్ గౌడ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు వాలా హరీష్ రావులు శేరిలింగంపల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరికేపుడి గాంధీ తో కలసి ప్రగతి భవన్ లో ఐటీ, పరిశ్రమల, పురపాలక పరిపాలన పట్టణాభివృద్ధి శాఖల మంత్రివర్యులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది రానున్న అసెంబ్లీ ఎలక్షన్ లో హాఫిజ్ పెట్ 109 డివిజన్ లో ముందుండి డివిజన్ లో భారీ మెజారిటీ సాధించాలి అని చెప్పారు.బీ.అర్.ఎస్ పార్టీ గడప గడపకు ప్రచారం చేసి మారో సారి శేరిలింగంపల్లి లో బీ.అర్.ఎస్ జెండా ఎగుర వేస్తాం అని ప్రగతి కాముకుడు గాంధీ అన్న ని కార్యకర్తలు, నాయకులూ సమన్వయముతో సమర్థవంతంగా పని చేసి గెల్పించు కుంటాం అని తెలియజేయడం జరిగింది. మంత్రి కేటీఆర్ కి పుష్పగుచ్చం అందించి కే టి ఆర్ కు దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఎన్నికలకు సిద్ధం కండి.

- **27 నుంచి నియోజక వర్గ స్థాయి సమావేశాలు**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**

**ఖమ్మం(శుభ తెలంగాణ)** ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్న ప్రభుత్వాలను గద్దె దింపేందుకు కార్యకర్తలు సంసిద్దులు కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలు పరిష్కరించలేని పాలకులను గద్దె దింపేందుకు రానున్న ఎన్నికల్లో సిపిఐ కార్యకర్తలు పని చేయాలని ఆయన కోరారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ సిపిఐ కౌన్సిల్ కార్యవర్గ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు విడుదల చేశారు. కేంద్రంలోని బిజెపి మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తుందని తద్వారా రాజకీయ లబ్ది పొందడానికి మతాన్ని ఉపయోగించుకుంటుందని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో బిజెపికి వ్యతిరేకంగా పనిచేసి ఆ పార్టీ ని ఓడించాలని కౌన్సిల్ కార్యవర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం ప్రధానమైన సమస్యలను పక్కదారి పట్టించి తెలంగాణ ప్రజలను మోసం చేసే రీతిలో వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్, బిజెపిలకు వ్యతిరేకంగా కార్యకర్తలను సన్నద్ధం చేసే క్రమంలో ఈనెల 27 నుంచి నియోజక వర్గ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ కార్యాచరణను పార్టీ శ్రేణులకు వివరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 27న సత్తుపల్లి నియోజక వర్గ సమావేశం 29న ఖమ్మం, 30న వైరా, 31న పాలేరు నియోజక వర్గ స్థాయి కార్యకర్తల సమావేశాలు జరుగుతాయని ప్రసాద్ తెలిపారు. నవంబరు ఒకటిన పాలేరు నియోజక వర్గ సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర, జిల్లా సిపిఐ బాధ్యులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## టేకులపల్లి డిసిసిబి బ్యాంకులో అవినీతి తిమింగలం

**చిరు వ్యాపారాలు ఇచ్చే ముద్ర లోన్లు చేతివాటం**

**చెయ్యి తడపనిదే పని కాని వైనం**

**అధికారులు దృష్టి సాధించాలంటూన బ్యాంకు వినియోగదారులు**

**టేకులపల్లి(శుభ తెలంగాణ)**టేకులపల్లి మండల కేంద్రంలోని డిసిసిబి బ్యాంకు మేనేజర్ లంచం తీసుకుని దే పనిచేయరుంటున్న వినియోగదారులు కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారులకిచ్చే ముద్ర లోన్లు తన చేతివాటం ప్రదర్శించి 50,000 రూపాయల లోను ఇవ్వాలంటే 5000 నుంచి 1000 అందాల్సిందే లేకుంటే నెలల తరబడి బ్యాంకుల చుట్టూ తిప్పి వినియోగదారులకు పనిచేయకుండా పంపిస్తారని లోను కోసం వెళ్లి కస్టమర్లు వాపోతున్నారు గవర్నమెంట్ పరిధిలో ఉన్న బ్యాంకు ఇంత అవినీతి జరుగుతున్న పట్టించుకోని అధికార యంత్రాంగం దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సాదించాలని బ్యాంకు మేనేజర్ అవినీతిపై ఎంక్వయిరీ చేసి తగు న్యాయం చేయాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు

## గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి





**(శుభ తెలంగాణ)** జనగాం జిల్లా బచ్చన్నపేట మండల పరిధిలోని ఇటికాలపల్లి గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు,వారికి గ్రామంలోని మహిళలు హారతి ఇచ్చి స్వాగతం పలుకుతూ అడుగడుగునా పూలవర్షం కురిపించారు,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారంటీలను ప్రజలందరికి,వివరించారు,అనంతరం వివిధ పార్టీల నుండి నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు,ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో ఘనంగా దసరా వేడుకలు

- **శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు**
- **భారీగా తరలివచ్చిన భక్తులు**





**చౌటుప్పల్ (శుభ తెలంగాణ)** విజయదశమి సందర్భంగా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో రావణాసురుడి దహన కార్యక్రమం అంబరాన్ని అంటింది. చౌటుప్పల్ మున్సిపాలిటీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు. చౌటుప్పల్ ఏసిపి మొగిలయ్య. సిఐ దేవేందర్ ముఖ్యఅతిథిలుగా పాల్గొని జమ్మి వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు, రావణాసురుడి చిత్రపటం దహనం చేసి ఒకరినొకరు శని పత్రాన్ని ఇచ్చి పుచ్చుకొని విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అంతకుముందు దుర్గమాత విగ్రహాలకు నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు కోలాటాలు, భజనలు, యువత ఆనందోత్సవాల మధ్య టపాసుల మోతతో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, చౌటుప్పల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, మంచిగంటి భాస్కర్ గుప్త, సోమవారం సత్తయ్య, దాచేపల్లి శ్రీనివాస్, పాలడుగు వెంకటేష్, కామిశెట్టి శ్రీదేవి, రమాదేవి, రజిత, వర్ష, సంధ్య, ఆయా ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న కుంభం....

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**వలిగొండ (శుభ తెలంగాణ)** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లీ, గోకారం,జాలుకాల్వ గ్రామంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు,వారికి గ్రామంలోని మహిళలు హారతి ఇచ్చి స్వాగతం పలుకుతూ అడుగడుగునా పూలవర్షం కురిపించారు,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారంటీలను ప్రజలందరికి,వివరించారు,అనంతరం వివిధ పార్టీల నుండి నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు,ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి విడదల రజిని చేతుల మీదుగా జర్నలిస్టులకు

# రూ. 20 లక్షల భీమా పత్రాలు అందజేస్తాం

## తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు బి శ్రీను నాయక్



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**పట్టణంలోని పొట్టి శ్రీరాములు కాంప్లెక్స్ లో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయదశమి పండుగను పురస్కరించుకొని, భవిష్యత్ కార్యక్రమాలపై మాట్లాడుకునేందుకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యదర్శి బి. వెంకట్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు బి.శ్రీను నాయక్ మాట్లాడుతూ తెలుగు జర్నలిస్ట్ ల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తరించి ఉందని, పాత్రికేయ రంగానికి సంబంధించిన అంశాల పై ఇబ్బందులు ఉంటే సమస్య పరిష్కారం అయే విధంగా కృషి చేస్తామని చెప్పారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘంలో సభ్యత్వం పొందిన ప్రతి ఒక్క పాత్రికేయునికి ఉచితంగా బ్యాంక్ అకౌంట్ తోపాటు రూ.20 లక్షల రూపాయల ప్రమాద బీమా చేయిస్తున్నామన్నారు. త్వరలోనే రాష్ట్ర వైద్యా,ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనీ చేతుల మీదుగా ఆ ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. ఇళ్ల స్థలాల విషయాలను మంత్రి రజిని దృష్టికి తీసుకెళ్తామని అవి వచ్చే విధంగా చేస్తామన్నారు. త్వరలోనే ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ సమిష్టిగా ఉంటే ఏ సమస్య అయినా పరిష్కారం చేసుకోగలుగుతామని, మన యూనియన్ లో పలు సంఘాల నాయకులు ఉండడంవల్ల యూనియన్ కి కొంత బలం చేగూరుతుందన్నారు. ఈరోజు విజయదశమి కావడం వలన మరి కొంతమంది పాత్రికేయులు పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో యూనియన్ బలోపేతం కోసం కలిసికట్టుగా ఉండి జర్నలిస్టులకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతోపాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# దసరా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న

# మాజీమంత్రి శిద్దా దంపతులు

**శుభ తెలంగాణ :**దర్శి లోని ఆర్యవైశ్య సంఘం ఆహ్వానం మేరకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మి పద్మావతి దంపతులు పాల్గొన్నారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు అందించి అనంతరం ఆర్యవైశ్యులు నిర్వహించిన అమ్మవారి లడ్డు వేలంపాట కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం అమ్మవారి నగరోత్సవం కార్యక్రమంలో పాల్గొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి తీర్థ ప్రసాదలను స్వీకరించారు. నవరాత్రి ఉత్సవాలకు వచ్చిన శిద్దా దంపతులను ఆర్యవైశ్య సంఘ నాయకులు, మహిళలు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.



# గిద్దలూరు పోలీస్ స్టేషన్లో విజయదశమిన ప్రత్యేక పూజలు



**గిద్దలూరు శుభ తెలంగాణ :**ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం పోలీస్ స్టేషన్ లో మంగళవారం విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్థానిక ఎస్సై వి.మహేష్ వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా, భక్తి శ్రద్దలతో, నిష్టతో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ పూజలో పోలీస్ సిబ్బంది రోజువారీ చర్యల్లో ఉపయోగించే పలు రకాల ఆయుధాలతో పాటు మోటారు ట్రాన్సుపోర్ట్ విభాగంలోని వివిధ రకాల పోలీసు వాహనాలకు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకూడదంటూ ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్సై వి.మహేష్ మాట్లాడుతూ విజయాలకు చిహ్నామైన ఈ విజయదశమి అందరికీ సుఖ సంతోషాలు కలిగించాలని, అన్ని రంగాల్లో విజయం చేకూర్చాలని ఆకాంక్షించారు.ఆయుధ పూజ అనేది పోలీసులు, భద్రతా దళాలకు అత్యంత ముఖ్యమైన పండగని, పోలీసులు దుష్ట శిక్షణ శిష్ట రక్షణకు కట్టుబడి ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా వ్యవహరించాలని, అన్ని విషయాలలో విజయవంతంగా ముందుకు సాగుతూ స్థానికంగా పనిచేస్తున్న మండలాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో గిద్దలూరు పోలీస్ సిబ్బంది అలానే బాలబాలికలు పాల్గొన్నారు.

# తన్విత్ ఫ్యాన్సీ జనరల్ స్టోర్ ను

# ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా

**బేస్తవారిపేట శుభ తెలంగాణ :** వైసీపీ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు కుంపటి సురేష్ బేస్తవారిపేటలోని గాంధీ బజారులోని శ్రీదేవి కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన తన్విత్ ఫ్యాన్సీ%a% జనరల్ స్టోర్ ను గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు సురేష్ దంపతులను ఎమ్మెల్యే అన్నా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ నాణ్యమైన వస్తువులను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని, వ్యాపారం అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే అన్నా ఆకా%శీ%క్షించారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రి అమ్మవారి ఆలయంలో భక్తులకు బహుమతి ప్రదానోత్సవం

### ప్రజా సంఘాల నాయకులకు ఘన సన్మానం



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**పట్టణ ములోని మద్ది వెంకటరత్నం విశ్వబ్రాహ్మణ కాలనీ లోని గలశ్రీ గాయత్రీ సమేత విరాట్ విశ్వకర్మ పరమేశ్వర వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం
యందు దేవీ నవరాత్రులు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా తొమ్మిదో రోజు భక్తుల అభిప్రాయాల మేరకు లక్కీ డ్రా కార్యక్రమం చేపట్టి బహుమతుల ప్రధానోత్సవం చేశారు.మొదటి బహుమతి షేక్ షర్మిల కి రిఫ్రిజిరేటర్,రెండవ బహుమతి బొప్పుడి కిరణ్ కుమార్ కి టేబుల్ గ్రైండర్, మూడవ బహుమతి రిక్షా కుమార్ తో పాటు మరో ఐదు కన్సలేషన్ బహుమతులు ఆలయ కమిటీ నిర్వాహకులు,ప్రజా సంఘాల నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్, పట్టణ అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావు, విద్యార్థి కన్వీనర్ కె.వాగ్యా నాయక్ ,కోశాధికారి బి.రాంబాబు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం మాదాసు పృథ్వీ సాయి, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు సలికినీడి నాగరాజు ను ఈ కార్యక్రమంలో భాగంగా ఘనంగా సత్కరించడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు తుళ్లూరు సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి సిద్దు లక్ష్మీమణాచారి,సహాయ కార్యదర్శి తుర్లపాటి వెంకట నగేష్, గౌరవ సలహాదారులు దండమూడి పిచ్చి ఆచారి, తంగేళ్ల రామ్మోహన్ సాయి, కమిటీ సభ్యులు మంగలాపురం ఆనంద్ సిద్దు, రమేష్ బాబు, కుదారి రాజేష్, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేనున్నా మీకోసం కార్యక్రమం పునఃప్రారంభం:నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం



**చిలకలూరిపేట శుభ తెలంగాణ :**ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు నవతరంపార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన"నేనున్నా మీకోసం"కార్యక్రమం పునఃప్రారంభం చేస్తున్నట్లు నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం ప్రకటన చేశారు. మంగళవారం చిలకలూరిపేట కార్యాలయంలో ఈమేరకు కరపత్రాలు విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నేతలు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలపై అధికారులకు వినతిపత్రాలను ఇవ్వాలని నిర్ణయించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షుడు నలమాల తిరుపతి రావు,పర్చూరు నియోజకవర్గ కార్యదర్శి సిద్దు ఆత్మలింగాచారి, యద్దనపూడి మండల అధ్యక్షుడు గోనుగుంట్ల వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షుడు కొత్తమాసు నాగేశ్వరరావు పాల్గొని కరపత్రాలు విడుదల చేశారు.ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# కరణం వెంకటేష్ ను పరామర్శించిన మంత్రి సురేష్



**యర్రగొండపాలెం శుభ తెలంగాణ :**ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన చీరాల వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ ను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంగళవారం పరామర్శించారు. హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వెంకటేష్ ఆరోగ్య పరిస్థితి అడిగితెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు ఆయన తెలిపారు.

# ఈనెల 29న. హైదరాబాద్.లో ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ సమావేశం

**వలిగొండ శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను గుర్తించకుండా మ్యానిఫెస్టోలో పెట్టని రాజకీయ పార్టీలను బొంద పెట్టడానికి ఈనెల 29 ఆదివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో. భవిష్యత్ కార్యచరణ ఉన్నందున. రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు ముఖ్యులు హాజరుకావాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. ఉద్యమకారుల ఊసే ఎత్తని రాజకీయ పార్టీలను వచ్చే ఎన్నికల్లో బొంద పెట్టాలని ఉద్యమకారులకు అనుకూలంగా ఉన్న పార్టీలకు ఉద్యమకారులు కూడా అనుకూలంగా పనిచేయాలని రాష్ట్ర . స్టీరింగ్
కమిటీ తీర్మానం మేరకు. అన్ని జిల్లాల ఉద్యమకారుల ఫోరం పనిచేస్తుందని ఆయన అన్నారు వచ్చే ఎన్నికల్లో ఉద్యమకారులు ఏ పార్టీకైతే సపోర్ట్ చేస్తారో ఆ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఎస్కే చాందు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి జనార్ధన్ శ్రీనివాస్ ఉమా నరసింహ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు

# కంభం సర్కిల్ పోలీస్ స్టేషన్లో విజయదశమి రోజున ప్రత్యేక పూజలు





**కంభం సర్కిల్ శుభ తెలంగాణ :** ప్రకాశం జిల్లా కంభం సర్కిల్ పరిధిలోని కంభం బేస్తవారిపేట అర్ధవీడు మండలాల పోలీస్ స్టేషన్ లలో మంగళవారం విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్ధవీడు పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై వి.నాగమల్లేశ్వర రావు, కంభం పోలీస్ స్టేషన్లో ఎస్సై పులి.రాజేష్, బేస్తవారిపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై బి.నరసింహా రావు ఈ కార్యక్రమం లో సంప్రదాయక దుస్తులు ధరించి వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా, భక్తి శ్రద్ధలతో, నిష్టతో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ పూజలో పోలీస్ సిబ్బంది రోజువారీ చర్యల్లో ఉపయోగించే పలు రకాల ఆయుధాలతో పాటు మోటారు ట్రాన్సుపోర్ట్ విభాగంలోని వివిధ రకాల పోలీసు వాహనాలకు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకూడదంటూ ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఎస్సై వి. నాగమాల్లేశ్వర రావు, పులి.రాజేష్, బి.నరసింహా రావు లు మాట్లాడుతూ విజయాలకు చిహ్నమైన ఈ విజయదశమి అందరికీ సుఖ సంతోషాలు కలిగించాలని, అన్ని రంగాల్లో విజయం చేకూర్చాలని ఆకాంక్షించారు. ఆయుధ పూజ అనేది పోలీసులు, భద్రతా దళాలకు అత్యంత ముఖ్యమైన పండగని, పోలీసులు దుష్ట శిక్షణ శిష్ట రక్షణకు కట్టుబడి ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా వ్యవహరించాలని, అన్ని విషయాలలో విజయవంతంగా ముందుకు సాగుతూ స్థానికంగా పనిచేస్తున్న మండలాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెడుపై మంచి విజయమే దసరా



**ఒంగోలు శుభ తెలంగాణ :** 'మనిషిలోని అరిషడ్వర్గాలు, చెడుపై సాధించే విజయమే అసలైన విజయ దశమి అని' సంఘం సేవకులు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. మంగళవారం చి.అడపా రేశ్వన్ శ్రీకర్ జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. సినిమా నటులు ధన్నారపు మస్తాన్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నేడు చిన్నారి తాతయ్య విశాఖపట్నంలో న్యాయవాది పోకల వెంకట రామారావు ఆధ్వర్యంలో.. నగరంలోని అన్నార్తులకు శివం ఫౌండేషన్ నిత్య అన్నదాన సంచార వాహనం ద్వారా అన్నదానం నిర్వహించటం స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ.. రేశ్వన్ శ్రీకర్ పుట్టినరోజు వారి కుటుంబ సభ్యులు ఆడంబరాలకు పోకుండా అనాథలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు.
ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో కవి, కళాకారుడు డాక్టర్ మొగిలి దేవ, నాగాంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రభ టౌన్ రిపోర్టర్ షేక్ దరియావలి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**పల్నాడు ఇంఛార్జ్ శుభ తెలంగాణ :** చిలకలూరిపేట: చిలకలూరిపేట పట్టణంలోని నరసరావుపేట సెంటర్లోని పాత్రికేయుల కార్యాలయం లో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రభ టౌన్ రిపోర్టర్ షేక్ దరియావలి జన్మదిన వేడుకలు ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో తనకంటూ ఒక సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న దరియావలి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా దేవుని ఆశీస్సులు వారిపై ఉండాలని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అడపా అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, కోశాధికారి సాతులూరి కోటేశ్వరరావు (బెంజిమెన్), జాయింట్ సెక్రెటరీ కొచ్చర్ల చందు, సభ్యులు బండారు పెద వీరయ్య, కొండెపాటి రమేష్, చెవుల హరి, సుందర్ బాబు, రావిపాటి రాజా, ప్రత్తిపాటి చిన్న, వాసు, షేక్ రఫీ, అనిల్ , కిషోర్ బాబురావు తదితరులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# యర్రగొండపాలెంలో గెలుపు నీదా, నాదా.. సై అంటున్న వైసీపీ, టీడీపీ



## మంత్రి సురేష్ కు మార్పు తప్పదా?

## ఈ సారి టిడిపి నెగ్గుతుందా?

**యర్రగొండపాలెం శుభ తెలంగాణ :** యర్రగొండపాలెంలో ప్రధానంగా వైసీపీ, టీడీపీ మధ్యే పోటీ ఉంది. తెలుగుదేశంతో జనసేన కలిసి పోటీ చేస్తే.. పసుపు పార్టీకి ఇంకొంత ప్లస్ అవుతుందనే లెక్కల్లో ఉన్నారు.

యర్రగొండపాలెం.. అధికార వైసీపీ కి కంచుకోట. అలాంటి కోటపై.. ఎలాగైనా సరే పసుపు జెండాను ఎగరేయాలనే కసితో ఉంది టీడీపీ. పార్టీ పురుడు పోసుకున్న నాటి నుంచి.. ఇక్కడ గెలవాలని చూస్తోంది తెలుగుదేశం. ఈసారి లోకల్ పొలిటికల్ వెదర్‌ని తమకు అనుకూలంగా మార్చుకునేలా.. వ్యూహాలు రచిస్తోంది. ఇక.. పసుపు పార్టీ ఎత్తులను పసిగట్టిన వైసీపీ.. పట్టు నిలుపుకోవడం మీదే దృష్టిసారించింది. గెలుపు నీదా.. నాదా.. సై అంటూ రెండు పార్టీలు కుస్తీ పడుతున్నాయ్. దాంతో.. యర్రగొండపాలెంలో రసవత్తర పోటీ ఖాయమని తెలుస్తోంది. మరి.. రాబోయే ఎన్నికల్లో ఇక్కడ ఎలాంటి సీన్ కనిపించబోతోంది?
వైసీపీ ఆవిర్భావం తర్వాత.. యర్రగొండపాలెంలో ఆ పార్టీ తరఫున ఎవరు నిల్చున్నా.. జనం వాళ్లకే జై కొడుతున్నారు. కొన్నేళ్లుగా.. ఈ సీటులో గెలిచేందుకు తెలుగుదేశం ఎంతగానో ప్రయత్నిస్తున్నా.. ఆ పార్టీ కల నెరవేరడం లేదు. దాంతో.. ఈసారి ఎలాగైనా యర్రగొండపాలెంలో ఖాతా తెరవాలని చూస్తోంది టీడీపీ. లోకల్‌లో ఈ విధమైన రాజకీయ పరిస్థితులు ఎందుకున్నాయో అర్థమవ్వాలంటే.. ముందుగా ఇక్కడి పొలిటికల్ హిస్టరీని తెలుసుకోవాలి. 1955లో యర్రగొండపాలెం నియోజకవర్గం ఏర్పడింది. 1972 దాకా.. కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్యే పోరు నడిచింది. తర్వాత.. 2008 దాకా యర్రగొండపాలెం నియోజకవర్గం రద్దయిపోయింది. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా.. ఎస్సీ రిజర్వ్‌డ్ సెగ్మెంట్‌గా ఏర్పడింది. అప్పుడు.. వైఎస్ఆర్ యువతకు సీట్ల ప్రాధాన్యత పిలుపుతో.. ఐఆర్ఎస్ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచి.. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు ప్రస్తుత మంత్రి ఆదిమూలపు సురేశ్.
2009లో యర్రగొండపాలెం ఎమ్మెల్యేగా గెలిచిన ఆదిమూలపు సురేశ్ 2014లో ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గమైన సంతనూతలపాడు నుంచి పోటీ చేసి గెలిచారు. అదే ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచిన డేవిడ్ రాజు తర్వాత టీడీపీలో చేరారు. దాంతో.. ఆయన స్థానంలో నియోజవర్గ ఇంచార్జ్‌గా మళ్లీ ఆదిమూలపు సురేశ్‌ని నియమించింది వైసీపీ. 2019లో.. మరోసారి యర్రగొండపాలెం నుంచి బరిలో నిలిచి.. మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ప్రస్తుతం.. మంత్రిగా కొనసాగుతున్నారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లో.. యర్రగొండపాలెంలో ఫ్యాన్ పార్టీ హవానే కొనసాగుతోంది. ఇక్కడ.. తెలుగుదేశం పార్టీ ఇప్పటిదాకా ఒక్కసారి కూడా విజయం సాధించలేదు. టీడీపీ గట్టి పోటీ ఇస్తున్నా.. అభ్యర్థులు మాత్రం గెలవడం లేదు.
యర్రగొండపాలెం నియోజకవర్గంలో.. మొత్తం ఐదు మండలాలున్నాయి. అవి.. పుల్లల చెరువు, యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పెద్దారవీడు, దోర్నాల వీటిలో.. రెండు మండలాల్లో అధికార పార్టీ వైసీపీ, మరో రెండు మండలాల్లో టీడీపీకి బలముంది. ఈ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మొత్తం 2 లక్షల 2 వేల మందికి పైనే ఓటర్లు ఉన్నారు. వీరిలో.. దళితుల ఓట్ బ్యాంక్ 57 వేలు, బీసీల ఓట్ బ్యాంక్ 52 వేలకు పైనే ఉంటుంది. ఇక్కడి.. అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించడంలో వీళ్లదే కీలకపాత్ర. గత రెండు ఎన్నికల్లో.. వైసీపీ అభ్యర్థులే విజయం సాధించడంతో.. ఈ నియోజకవర్గం అధికార పార్టీకి కంచుకోటగా మారిపోయింది. అయితే.. ఇప్పుడు ఆ కంచుకోటకు బీటలు వారుతున్నాయన్న మాటలు వినిపిస్తున్నాయ్. నియోకవర్గంలో వైసీపీ తన ప్రాబల్యాన్ని కోల్పోతూ వస్తోందనే టాక్ వినిపిస్తోంది. మంత్రి ఆదిమూలపు సురేశ్, అతని అనుచరగణంపై.. అసంతృప్తి పెరిగిపోయిందంటున్నారు. మంత్రివర్గ మార్పుతో జిల్లాలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలే.. తాజా పరిస్థితులకు కారణమంటున్నారు. మాజీ మంత్రి బాలినేని అనుచరగణమంతా.. ఆదిమూలపు సురేశ్‌పై గుర్రుగా ఉంది. తాజాగా టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటన చోటు చేసుకున్న ఘటనలు.. మంత్రి ఆదిమూలపు సురేశ్‌పై వ్యతిరేకతను పెంచాయనే ప్రచారం జరుగుతోంది. ఆ ఘటన తర్వాత.. అప్పటికే ఉన్న కొంత వ్యతిరేకత ఇప్పుడు మరింత పెరిగిపోయిందంటున్నారు. దీనికితోడు.. నియోజకవర్గ ప్రజలకు పెద్దగా చేసిందేమీ లేదనే టాక్ కూడా ఉంది. పైగా.. సొంత పార్టీ క్యాడర్‌లోనూ సురేష్‌పై వ్యతిరేకత ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. దాంతో.. ఈసారి ఆయనకు కొందరు వ్యతిరేకంగా పనిచేయడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది. వైసీపీ అధిష్టానం కూడా ఆదిమూలపు సురేశ్‌ని యర్రగొండపాలెం నుంచి కాకుండా సంతనూతలపాడు, కోడుమూరులో ఏదో ఒక చోటు నుంచి గానీ.. బాపట్ల ఎంపీ గా గానీ పోటీ చేయించే అవకాశం ఉందంటున్నారు. అదే జరిగితే.. టీడీపీలో అసంతృప్తిగా ఉన్న అజితారావు.. వైసీపీ నుంచి టికెట్ ఆశిస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే సురేష్ మాత్రం.. యర్రగొండపాలెం నుంచి బరిలో నిలవాలనుందని చెబుతున్నారు. అందులో భాగంగానే.. స్థానిక పరిస్థితులను చక్కబెట్టుకుంటానని సీఎం జగన్ దగ్గర కూడా చర్చించినట్లు టాక్ వినిపిస్తోంది. నెల రోజులుగా.. ఆయన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులే తనని గెలిపిస్తాయని చెబుతున్నారు. అధిష్టానం నిర్ణయానికే కట్టుబడి ఉంటానని.. ఎక్కడి నుంచి పోటీ చేసినా గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని అంటున్నారు.
ఇక.. తెలుగుదేశం విషయానికొస్తే.. గత రెండు ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలైన అజితారావును కాదని.. ఎరిక్సన్ బాబు ను చంద్రబాబు ఇంచార్జ్‌గా నియమించారు. తర్వాత.. లోకల్ టీడీపీలో గ్రూప్ పాలిటిక్స్ ఎక్కువయ్యాయ్. అధిష్టానం కలగజేసుకొని.. నాయకులకు సర్దిచెప్పింది. చంద్రబాబు మార్కాపురం పర్యటనలో.. రాబోయే ఎన్నికల్లో యర్రగొండపాలెం నుంచి పోటీ చేసేది ఎరిక్సన్ బాబేనని.. మిగతా నేతలకు క్లారిటీ ఇచ్చేశారని.. పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. దాంతో.. విభేదాలను పక్కనపెట్టి.. మన్నెం రవీంద్ర.. ఎరిక్సన్ బాబుతో కలిసి పనిచేస్తున్నారు. తాజాగా జరిగిన చంద్రబాబు పర్యటన.. క్యాడర్‌లో మరింత జోష్ నింపింది. వైసీపీని ఎదుర్కొనేందుకు అవసరమైన వ్యూహాలను.. టీడీపీ నాయకులు సిద్ధం చేసుకుంటున్నారు. యర్రగొండపాలెంకు ఎమ్మెల్యే సురేష్ చేసిందేమీ లేదని.. మంత్రిగా ఉండి కూడా ఏమీ చేయలేకపోతున్నారని టీడీపీ నాయకులు విమర్శిస్తున్నారు. వైసీపీ మంత్రి సురేష్ కి టికెట్ విషయం లో ఎలాంటి మార్పు ఉంటుందో ఉండదో చూడాలి. నియోజకవర్గం లో వచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో మరి చూడాలి.

# దసరా పర్వదినాన ఘనంగా "ఆయుధ పూజ" నిర్వహించిన ఎస్పీ దంపతులు





**విజయాలకు చిహ్నమైన విజయదశమి అందరికీ అన్ని రంగాల్లో విజయం చేకూర్చాలి**

**ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ మరియు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

**పోలీసులు అన్ని విషయాలలో విజయవంతంగా ముందుకు సాగుతూ జిల్లా పోలీస్ శాఖకు పేరు ప్రతిష్టలు పెంచాలి**

**ఒంగోలు శుభ తెలంగాణ :** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఒంగోలులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో దుర్గామాత ఆశీస్సులకై పోలీసు ఆయుధాలు, వాహనాలకు నిర్వహించిన ఆయుధపూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పతి సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. దుష్టశిక్షణ, శిష్ట రక్షణగా చెడుపై విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సమయంలో ఆనవాయితీగా చేయు ఆయుధపూజను దంపతులైన ప్రకాశం, బాపట్ల జిల్లా ఎస్పీ లు సంప్రదాయక దుస్తులు ధరించి వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా, భక్తి శ్రద్ధలతో, నిష్టతో ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో పోలీస్ సిబ్బంది రోజువారీ చర్యల్లో ఉపయోగించే పలు రకాల ఆయుధాలతో పాటు మోటారు ట్రాన్సుపోర్ట్ విభాగంలోని వివిధ రకాల పోలీసు వాహనాలకు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకూడదంటూ ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు చేసి ప్రకాశం, బాపట్ల జిల్లాల పోలీసు అధికారులకు, సిబ్బంది మరియు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో మన జీవనానికి అవసరమైన వ్యవసాయ పనిముట్లు, వస్తువులు, ఆయుధాలను దైవంగా భావిస్తూ పూజించడం కృతజ్ఞతాభావాన్ని సూచిస్తుందని, ప్రతి ఆయుధం తనదైన శక్తి కలిగి ఉంటుందని అన్నారు. విజయాలను చిహ్నమైన ఈ విజయదశమి అందరికీ సుఖ సంతోషాలు కలిగించాలని, అన్ని రంగాల్లో విజయం చేకూర్చాలని ఆకాంక్షించారు. ఆయుధ పూజ అనేది పోలీసులు, భద్రతా దళాలకు అత్యంత ముఖ్యమైన పండగని, పోలీసులు దుష్ట శిక్షణ శిష్ట రక్షణకు కట్టుబడి ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా వ్యవహరించాలని, అన్ని విషయాలలో విజయవంతంగా ముందుకు సాగుతూ జిల్లా పోలీస్ శాఖ మంచి పేరు ప్రతిష్టలు సాధించాలని ఆశిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.నాగేశ్వర రావు, అశోక్ బాబు, బి.మరియాదాసు, ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామీ రెడ్డి, దిశ డిఎస్పీ శ్రీనివాసరావు, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ వి. శ్రీనివాసులు, ఏఆర్ డిఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐలు ధర్మేంద్ర బాబు, దుర్గా ప్రసాద్, భక్తవత్సల రెడ్డి, జగదీశ్, అజయ్ కుమార్, ఆర్ఐలు హరి బాబు, శ్రీ హరి రెడ్డి, సీతారామ రెడ్డి, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
www.subhatelangana.in


# అంబారంటుకున్న దసరా సంబరాలు.

- ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శుభ తెలంగాణ :**దసరా ఉత్సవాల వేడుకల సందర్భంగా మణుగూరు ఏరియా పివి కాలనీ, భద్రాద్రి స్టేడియంలో మణుగూరు ఏరియా ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ వారి సౌజన్యంతో సోమవారం రాత్రి దసరా మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, సుమతి రామచందర్ దంపతుల ముందుగా వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో శమిపూజలో పాల్గొన్నారు. అనంతరం భద్రాద్రి స్టేడియంలో జరిగిన ప్రధాన వేడుకల్లో పాల్గొని ముందుగా ఏరియా సింగరేణి ముస్లిం ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎస్ ఎం ఈ డబ్ల్యు ఎ) వారు ఏర్పాటు చేసిన ఉచిత టీ, బిస్కట్ స్టాల్ ను ప్రారంభించారు . ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ప్రసంగిస్తూ.....
నేటి విజయదశమి వేడుకలు ఇంత ఘనంగా జరిగేందుకు సింగరేణి సంస్థతో పాటు చేయి చేయి కలిపి ఈ కార్యక్రమము ఇంత భారీ ఎత్తున నిర్వహించటానికి ప్రతి ఉద్యోగి తమ వేతనము ల నుండి రూ.200/- నిధులు సమకూర్చిన మణుగూరు ఏరియా ఉద్యోగులకు అలాగే మొట్టమొదటి సారిగా దసరా వేడుకల నిర్వహణలో ఆర్థిక తోడ్పాటు అందించిన ట్రేడ్ యూనియన్ల నాయకులకు మరియు మణుగూరు ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ వారికి ఈ సందర్భంగా నా అభినందనలు. గౌరవనీయులైన చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్, ఐఏఎస్ దిశానిర్దేశకత్వం లో మన సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో విద్యుత్ ఉత్పాదక రంగంలో దినదినాభివృద్ధి చెందుతూ



ప్రభుత్వ పారిశ్రామిక రంగంలో అగ్ర భాగాన కొనసాగడం. మనందరికీ ఎంతో గర్వకారణం అనంతరం రాష్ట్ర స్థాయి కళాకారులచే, స్థానిక కళాకారులు ప్రదర్శించిన నృత్య కళాప్రదర్శనలు ఆహుతాలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ప్రధాన ఘట్టమైన బాణాసంచా విన్యాసాలు మరియు రామ లీలా (రావణ దహనం) కార్యక్రమం వేలాదిగా తరలి వచ్చిన సింగరేణియులను, వారి కుటుంబ సభ్యులను మరియు పురజనులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేశాయి.
ఈ కార్యక్రమంలో ఎస్ ఓ మరియు జి ఎం వీసం కృష్ణయ్య , ఏజీఎం(సివిల్) వెంకటేశ్వర్లు, ఏజీఎం (ఈ%ఎం%ఎం) సర్పీ రెడ్డి, డిఎస్పి రాఘవేంద్ర రావు, ప్రాజెక్ట్ అధికారి పికేఓసి లక్ష్మీపతి గౌడ్ , ప్రాజెక్టు మేనేజర్ పికేఓసి రాంబాబు , డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ , డాక్టర్ శేషగిరి , ఇతర ఉన్నత అధికారులు, సింగరేణి దసరా.. ఉత్సవ కార్యనిర్వాహక కమిటీ వి ప్రభాకర్, రామ్ గోపాల్, జీవీందర్, జాన్, వెంకట రత్నం, నాజర్ పాషా , ఇల్లందు లేడీస్ క్లబ్ మహిళా సభ్యులు, సంక్షేమ అధికారులు సింగు శ్రీనివాస్ రావు , వి రామేశ్వర రావు, ఎండి మదర్ సాహెబ్, సీనియర్ సెక్యూరిటీ అధికారి ఎండి షబీరుద్దీన్, స్పోర్ట్స్ అసిస్టెంట్ సుసెర్వైసర్ జాన్ వెస్లీ, సేవ కార్యదర్శి షాకీర, యెల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తిరెడ్డిగూడెం ముదిరాజ్ సంఘం నూతన యూత్ కమిటీ ఎన్నిక...



**యాదాద్రి భువనగిరి జిల్లా శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం ముదిరాజ్ సంఘం యూత్ కమిటీ ఎన్నిక మంగళవారం ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రాల రామకృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన గ్రామంలో నిర్వహించారు అధ్యక్షుడు గా రాజబోయిన రంజిత్ ముదిరాజ్,ఉప అధ్యక్షుడు గా గుర్రాల నాగరాజు ముదిరాజ్,కార్యదర్శి గా మంత్రి శ్రీశైలం ముదిరాజ్, కోశాధికారి గా పసుల మచ్చగిరి ముదిరాజ్, సహాయ కార్యదర్శి గా ఈర్ల మనీష్ ముదిరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ గా గుర్రాల మహేష్ ముదిరాజ్ కార్యవర్గ సభ్యులు గా ఈర్ల శ్రీకాంత్ ముదిరాజ్,ఈర్ల ప్రవీణ్ ముదిరాజ్, గుర్రాల ఉమేష్ ముదిరాజ్, గుర్రాల ఈశ్వర్ ముదిరాజ్,బలపాల రాజు ముదిరాజ్,గుర్రాల స్వామి ముదిరాజ్, గుర్రాల రామకృష్ణ, గుర్రాల ప్రవీణ్, గుంటుక వినయ్,గుర్రాల సాయి,గుర్రాల గణేష్ లతో పాటు 32 మంది తో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాజబోయిన రంజిత్ ముదిరాజ్ మాట్లాడుతూ..ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ,ముదిరాజ్ యూత్ ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానని అన్నారు ,అనంతరం ముదిరాజ్ సంఘం గ్రామ పెద్దలు ఎన్నికైన నూతన కమిటీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ పెద్దలు,గుర్రాల కిష్టయ్య ముదిరాజ్, గుర్రాల రవి ముదిరాజ్, గుర్రాల వెంకన్న ముదిరాజ్, సొప్పరి మచ్చగిరి ముదిరాజ్,ఈర్ల జహంగీర్ ముదిరాజ్,అన్నెబొయిన జహంగీర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు..

## పోలంపల్లి. పోలింగ్. బూత్ ను.సందర్శించిన .ఎమ్మార్వో






**మెదక్ జిల్లా చేగుంట మండల్ శుభ తెలంగాణ :**చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో నీ 230 పిఎస్ నెంబర్ గల పోలంపల్లి గ్రామంలో. పోలింగ్ బూత్ ను చేగుంట మండల్ తహసిల్దార్ సందర్శించి . పోలంపల్లిలో మొత్తం ఓటింగ్ సంఖ్య మరియు మరణాల గురించి నూతనంగా ఓటర్ నమోదు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది గ్రామంలో పోలింగ్ సమస్య ఏదైనా ఉంటే వెంటనే సూపర్వైజర్ కి మెసేజ్ అందించాలని వారు చెప్పారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ తాసిల్దార్ మరియు పోలంపల్లి బూత్ సూపర్వైజర్ శ్రీనివాస్ . భూమేష్ పోలంపల్లి బిఎల్ఓ కొండి మమత పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త . కుటుంబానికి . ఆర్థిక.సహాయం చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**మెదక్ జిల్లా చేగుంట మండల్ శుభ తెలంగాణ :**
చేగుంట పట్టణంలో సిరిగోజి లక్ష్మీ గారు మరణించిన విషయాన్ని తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు వారి కుటుంబానికి 50 కిలోల బియ్యంను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ చేగుంట మండల్ జనరల్ సెక్రెటరీ. కొండి .శ్రీనివాస్ .మొజామిల్ ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు ఫిష్ చైర్మన్ సోమ వెంకటేష్ సాయి తదితరులు పాల్గొన్నారు....



**శుభ తెలంగాణ :**దసరా పండగ సందర్భంగా గౌరవ విద్యాశాఖ మాత్యులు శ్రీమతి సబితాఇంద్రా రెడ్డి గారిని, చేవెళ్ళ శాసన సభ్యులు కాలె యాదయ్య గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన Shankerpally PACS Chairman , బద్దం శశిధర్ రెడ్డి గారు మరియు BRS సీనియర్ నాయకులు ..

# బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనను ప్రతిబింభిస్తుంది.



ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శుభ తెలంగాణ :** సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో పివి కాలనీ, భద్రాద్రి స్టేడియం నందు సద్దుల బతుకమ్మ ఆట పాట ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ మహిళమణుల భక్తి భావాలకు సృజనాత్మకతకు బతుకమ్మ వేడుక ఒక గొప్ప నిదర్శనం. తన కుటుంబమే కాక లోకమంతా సుఖశాంతులతో వర్ధిల్లలని మహిళా లోకం కోరుకునే ఈ ఉత్సవం ఎంతో పవిత్రమైనది విశిష్టమైనది. ఈ వేడుక విశిష్టతను దృష్టిలో ఉంచుకొని పివి కాలనీ లో భద్రాద్రి స్టేడియం నందు మహిళల బతుకమ్మ ఆట పాటలకు ఎంతో సౌలభ్యం ఉండేలా సౌకర్యాలు తగిన ఏర్పాట్లు చేయడమైనది. ప్రకృతి ఆరాధనను ప్రతిబింబించేలా జరిగిన ఈ వేడుకల్లో ఎంతో అందంగా, కళాత్మకంగా పేర్చబడిన బతుకమ్మలను ఏరియా సేవ అధ్యక్షురా లు దుర్గం సునీత రామచందర్ ఆధ్వర్యంలో ఇల్లందు లేడీస్ క్లబ్ మహిళా సభ్యులు న్యాయ నిర్ణేతగా వ్యవహరించి బతుకమ్మ పోటీల విజేతలను ఎంపిక చేసినందుకు గాను వారికి ప్రత్యేక ధన్యవాదాలు. కమిటీ చేసిన నిర్ణయం మేరకే విజేతలకు బహుమతి ప్రదానం చెయ్యబడింది. ఈ సందర్భంగా మహిలందరికి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సంబరాల ప్రారంభానికి విశిష్ట అతిధిగా విచ్చేసిన మహిళలను ఉద్దేశించి ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం. సుమతి రామచందర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా కేవలం మహిళలు మాత్రమే ఎంతో భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహలతో రంగురంగుల పూలను పేర్చుకొని జరుపుకునే బతుకమ్మ సంబరాలు కేవలం మహిళలకి సొంతం. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిభింభించే ఈ బతుకమ్మ దుర్గాదేవిగా పూజలు అందుకొని మహిళలందరు పసుపు కుంకుమలతో, పిల్లాపాపలతో సుఖసంతోషాలతో వుండలా దీవించాలని ఆకాంక్షించారు. ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో ఉల్లాసంగా జరిగిన బతుకమ్మ ఆటపాటల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు కన్సోలేషన్ బహుమతులు గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిధి జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, విశిష్ట అతిధి సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మరియు ఇతర గౌరవ అతిధులచే బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఓ మరియు జిఎం వీసం కృష్ణయ్య , ఏజిఎం(సివిల్) వెంకటేశ్వర్లు , ఏజిఎం(ఈ,ఎం) సర్పీ రెడ్డి , డిజిఎం (పర్సనల్). ఎస్. రమేశ్ , డాక్టర్ శేషగిరి , ఇతర ఉన్నత అధికారులు, ఇల్లందు లేడీస్ క్లబ్ మహిళా సభ్యులు, సంక్షేమ అధికారులు సింగు శ్రీనివాస్ రావు , వి రామేశ్వర రావు , ఎండి మదర్ సాహెబ్, సీనియర్ సెక్యూరిటీ అధికారి ఎండి షబీరుద్దీన్ , స్పోర్ట్స్ అసిస్టెంట్ సుపేర్వైసర్ జాన్ వెస్లీ, సివ కార్యదర్శి షాకీర, యెల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార రథానికి పూజ చేయించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శుభ తెలంగాణ :**విజయదశమి పర్వదినం సందర్భంగా భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచార రథానికి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల అమ్మవారి గుడి దగ్గర ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రచారా రథ పూజా కార్యక్రమాల్లో
భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,పొదెం యమునారావు, మాగపూ రాజు,కొత్త హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## చెడు నుంచి విజయానికి.ప్రతిగా రాజగోపాల్ B R S లో చేరిక

బీ సీ ముద్దు బిడ్డ B J P పార్టీ రాజగోపాల్. B R S . లో చేరిక





**మెదక్ జిల్లా .చేగుంట మండల్ శుభ తెలంగాణ**
::చేగుంట మండల్ వడియరం.గ్రామంలో గోల్డెన్ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ.ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నాడు బిజెపి పార్టీ రాష్ట్ర నాయకుడు నాయిని రాజగోపాల్ వారి కార్యకర్తలతో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి వారికి కండువా కప్పి ఆహ్వానించారు నాయిని రాజగోపాల్ మాట్లాడుతూ రఘునందన్ రావు గెలుపు కోసం ఎంతగానో కష్టపడిన. మాకు గుర్తింపు లేకపోవడంతో. నేను ఎవరో అనే విధంగా వారు మాట్లాడితే రాజగోపాల్ అనే వ్యక్తి నాకు తెలియదు అని మాట్లాడిన రఘునందన్ రావు. నీ గెలుపు కోసం కష్టపడ్డ మమ్ములను పక్కనపెట్టి లబ్బర్ చెప్పులు టీషర్ట్ జీన్స్ ప్యాంట్ వేసుకున్నవారికి ప్రాధాన్యం తీసుకున్న మిస్టర్ రఘునందన్ రావు నీవు చేసిన బాగోతాలు బట్టబయలు చేస్తానని వారు హెచ్చరించారు.నీ.ఓటమికే ఈ .మొదటి అడుగు నీకు నీ చెంచగలకు చెబుతున్న దుబ్బాక నియోజకవర్గం బిజెపి పార్టీ మాజీ ఎమ్మెల్యే గానే. నిలిచిపోతావు ఖబర్దార్ రఘునందన్ రావు. ఈ .కార్యక్రమంలో చేగుంట మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతితులు .కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గిరిజన చట్టాలను పకడ్బందీగా అమ్ములు చేయాలి.గుగులోత్ బద్రు నాయక్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శుభ తెలంగాణ :**సేవాలాల్ సేన కొత్తగూడెం నియోజవర్గ స్థాయి సమావేశం పాల్వంచ బంజారా భవన్ లో జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ బద్రు నాయక్ అధ్యక్షతన సమావేశం కి సేవలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ హుస్సేన్ నాయక్ జిల్లా అధ్యక్షులు హరి నాయక్ మాట్లాడుతూ జీవో నంబర్ 3 ను యధా విధంగా కొనసాగించాలని గిరిజన చట్టాలను పకడ్బందీగా అమ్ములు పరచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొత్తగూడెం నియోజవర్గంలో గిరిజన స్థితిగతులపై చర్చించారు ఈ నియోజకవర్గం లో ఎక్కువ శాతం ఉన్న లంబాడీలు కేవలం ఓటు బ్యాంకుకు మాత్రమే వాడుకుంటున్నారని హితవు పలికారు ఈ నియోజకవర్గంలో తండాలను పంచాయతీ సాధించిన ఘనత సేవాలాల్ సేన సంఘంది కానీ తండా పంచాయితీ సర్పంచుల ను మరియు గిరిజన ప్రజా ప్రతినిధులను ద్వారా ఓట్లు రాబట్టు కొని గెలిచిన ఎమ్మెల్యేలు గిరిజన అభివృద్ధిని విస్మరిస్తున్నారు అదేవిధంగా ఈ నియోజకవర్గంలో సర్పంచుల ను ఎదగనీయ కుండా వారికి నిధులు రానీయకుండా అడ్డుపడుతున్నారు ఇక్కడి గిరిజన ప్రజా ప్రతినిధులను ఇబ్బంది గురి చేసే ప్రయత్నం చేస్తా ఉన్నారు అదే విధంగా ఈ కొత్తగూడెం నియోజకవర్గం లో గిరిజనుల సమస్యలు ఎక్కడి పడేసిన అక్కడి గొంగడి




పురుగుల సమస్యలు పేర్కొని ఉన్నాయని అన్నారు. రానున్న సర్వత్రిక ఎన్నికల్లో గిరిజన డిమాండ్లను ఏ పార్టీ అయితే పరిష్కరిస్తున్న హామీ ఇస్తుందో వారికి మాత్రం గిరిజనులు మద్దతుగా ఉంటారని అనరు ఈ నియోజకవర్గం లో గిరిజనులకు ఎలాంటి నామినేటేడ్ పదులు ఇవ్వకుండా కేవలం ఓటు బ్యాంకు ను మాత్రమే వాడుకుంటున్నారని హితో పలికారు త్వరలోనే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో అన్ని తండాలలో పర్యటించి ఓటర్లను చైతన్య పరచాలని సేవలల్ సేన కార్యకర్తలకు మండల నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి లచ్చు నాయక్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ రాందాస్ నాయక్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి నాయక్ సుజాత నగర్ మండల అధ్యక్షులు మాలోత్ ప్రసాద్ నాయక్ చుంచుపల్లి మండల అధ్యక్షులు రాంబాబు నాయక్ కృష్ణా నాయక్ తదితరులు సేవలాల్ సేన కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com